## ప్రగతిని చూసే చేరికలు

- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, నవంబర్ 5 : ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని కొండగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గుండుమాల్ మండలం భక్తిమళ్ల గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన పార్టీలో చేరిన వారికి గులాబీ కండుబా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేసిందన్నారు. అభివృద్ధిని చూసి కారుగుర్తుకు ఓటేసి మరోసారి బీఆర్ఎస్‌కు పట్టంకట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆర్యవైశ్యులది ముఖ్యపాత్ర

- ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి



ఆర్యవైశ్యుల ఆత్మీయసమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయణపేట, నవంబర్ 5 : ప్రతి గ్రామ, పట్టణా భివృద్ధిలో ఆర్యవైశ్యులది ముఖ్య పాత్ర ఉందని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వ హించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఆర్యవైశ్యులు చిన్నస్థాయి నుంచి పెద్ద స్థాయి వరకు వ్యాపారాలు నిర్వహిస్తారన్నారు. తాను ఆర్య వైశ్యులను వ్యాపారుల గా చూడనని, గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో భాగస్వాములుగా చూస్తానన్నారు. నేడు హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయికి తీసుక రావడం జరిగిం దని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యా పారాల్లో ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లు, పోలీసుల వేధిం పులు, మత ఘర్షణలకు తావు లేదన్నారు. రానున్న రోజుల్లో నారాయణపేటను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. భవిష్యత్తులో నారాయణ పేట నియో జక వర్గంలో రింగ్‌రోడ్, ఇండస్ట్రీలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాన్నారు. ఎన్ని రోడ్లు వేసినా, ఎన్ని బిల్డిం గులు కట్టినా వ్యాపారులు పెరిగితేనే గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి చెందుతాయన్నారు. గ్రామాలు, పట్టణాలు అభి వృద్ధి జరిగితేనే వ్యాపారాలు పెరుగుతాయన్నారు. ఆర్య వైశ్యులు మరోసారి బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు సుశీల్, ప్రధాన కార్యదర్శి అవినాశ్, కార్యదర్శి గిరీశ్, నాయకులు సత్యం, మహిళా సంఘం నాయకులు సుప్రియ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## సౌభాగ్యలక్ష్మి పథకంతో పేద మహిళలకు భరోసా

- ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- నారాయణపేటలో ఇంటింటి ప్రచారం

నారాయణపేట, నవంబర్ 5: బీఆర్ఎస్ పార్టీ అధికా రంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్యలక్ష్మి పథకం పేద మహిళలకు భరోసానిస్తుందని, ఈ పథకం ద్వారా ప్రతినెల రూ.3000 ఇవ్వనున్నట్లు ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని 23వ వార్డులో ప్రజాప్రతినిధులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రవేశపె ట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సీఎం కేసీఆర్ బడుగు,బలహీన, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి అభి వృద్ధికి తోడ్పడాలన్నారు. కార్యక్ర మంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన సూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు రాజేశ్వరీ నారాయ ణమ్మ, శిరీష, అనిత, ఎంఐఎం కౌన్సి లర్ తఖీచాంద్, మాజీ కౌన్సిలర్ విజయ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.


పేటలో ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

### బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

మరికల్ , నవంబర్ 5: బీఆర్ఎస్ గెలిస్తేనే అభి వృద్ధి జరుగుతుందని పార్టీ బీసీ విభాగం మండల అధ్య క్షుడు గాదం మల్లేశ్ అన్నారు. ఆదివారం మండలంలోని మరికల్, మాధవరం, పెద్దచింతకుంట, తీలేరు, రాకొండ, పస్పుల, గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లా డుతూ గతంలో ఎన్నడు లేని విధంగా గ్రామాలు అభి వృద్ధి చెందాయని, మరింత అభివృద్ధికై బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు, కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవికుమార్, ఎంపీటీసీ గోపాల్, ఆయా గ్రామాల నాయ కులు శ్రీనివాసులు, హన్మిరెడ్డి, రామస్వామి, రాజేశ్, కొండారెడ్డి, కృష్ణయ్య, ఉప సర్పంచ్ శివకుమార్,రామే శ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### ధన్వాడలో..

ధన్వాడ, నవంబర్ 5 : నారాయణ పేట నియోజక వర్గం అభివృద్ధి కోసం మరోసారి ఎమ్మెల్యే ఎస్.రాజేం దర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిం చాలని బీఆర్ఎస్ మండల నాయకులు నాగేశ్వర్‌రెడ్డి కో రారు. ఆదివారం మండల లోనిగోటూర్ గ్రామంలో బీఆ ర్ఎస్ నాయ కులు ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గోటూర్, కొండ్రానిపల్లి గ్రామ లకు బీటీ రోడ్డు వేసిన ఘనంత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డిదే అని అన్నారు. ప్రజ లు కారు గుర్తకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి గెలిపించాలి

కోయిలకొండ, నవంబర్ 5: మండలంలో రూ 498 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టిన నారాయణపేట ఎమ్మె ల్యే ఎస్.రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించా లని బీఆర్ఎస్ నాయకులు మోహన్‌రెడ్డి కోరారు.ఆదివారం మండలంలోని శేరివెంకటాపూర్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కృషితో మండలం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. కార్యక్రమంలో శివరాం గౌడ్,బాలకిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

### పేట మండలంలో..

నారాయణపేటరూరల్, నవంబర్ 5: పేట మండల పరిధిలోని సింగారం, బండగొండ, భైరంకొండ చిన్న జట్రం, జిలాల్‌పూర్, అంత్వార్, అభంగపూర్, అప్పిరెడ్డి పల్లి, జాజాపూర్,తో పాటు తదితర గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డికి మద్ద తుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రభు త్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. సింగారంలో మోడి ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడంతో తాము గ్యాస్‌పొయి లకు బదులుగా కట్టెల పొయిలను వాడుకోవాల్సి వస్తుం దని మహిళలు వాపోయారు. మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే గ్యాస్ సిలిండర్ రూ.400కే ఇస్తామని హామీ ఇచ్చా రని, తామంత బీఆర్ఎస్ వెంటే వెంటే ఉంటా మన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యద ర్శులు వేపూరి రాములు, రవీందర్‌గౌడ్,రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు కోట్ల జగన్మోహన్‌రెడ్డి,అలీశేర్ ఆయా గ్రామాల నాయకులు మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతు, కతలప్ప, రాములు ఆంజనే యులు, వెంకటప్ప, కనకప్ప, విశ్వనాథ్, కిష్టప్ప, తదిత రులు పాల్గొన్నారు.


మరికల్ మండలంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కోయిలకొండ మండలంలో...

## ఫిర్యాదులు నమోదు చేయాలి

- కలెక్టర్ శ్రీహర్ష


కంట్రోల్ రూంలో సిబ్బందికి సూచనలిస్తున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 5: ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై వచ్చే ఫిర్యా దులను నమోదు చేయాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. ఆదివారం పట్టణం లోని కంట్రోల్ రూంను ఆయన తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించి సీవిజిల్, 1950 నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఎఫ్ఎస్‌టీ వెహికిల్స్, జీపీ ఎస్, ఫ్లయింగ్ స్క్వాడ్ వెహికిల్‌కు ఉన్న పీటీజెడ్ కెమెరా ద్వారా వెహికిల్ మాని టరింగ్ సిస్టంను తనిఖీ చేయాలన్నారు. సిబ్బంది అప్రమత్తంగా ఉండి వచ్చే ఫిర్యాదులను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డీసీ రాజేందర్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం సభకు భారీగా తరలిరావాలి

- నియోజకవర్గ సమన్వయకర్త రవీందర్‌రెడ్డి

కోయిలకొండ, నవంబర్ 5: తెలంగాణ అభివృద్ధి ప్రధాత సీఎం కేసీఆర్ సభకు మండలం నుంచి భారీగా ప్రజలు తరలిరావాలని నియోజకవర్గ బీఆర్ఎస్ సమన్వయ కర్త ఎస్.రవీందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం మండలంలోని బూర్గుపల్లిలో మాట్లాడుతూ నారాయణపేటలో సోమవారం నిర్వహించే సీఎం కేసీఆర్ సభ కోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వెల్లడించారు. ప్రజలు సీఎం కేసీఆర్ ప్రసంగం వినేందుకు స్వచ్ఛందంగా తరలిరావాలని కోరారు. మండలంలో బీఆర్ఎస్ ప్రచారం విస్తృతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీ.కృష్ణయ్య, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు మోదిపూర్ రవి,రాజవర్దన్‌రెడ్డి, రాజు, హర్షవర్దన్‌రెడ్డి, రాజు, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే 'పట్నం'కు మద్దతుగా ప్రచారం

మద్దూర్ (కొత్తపల్లి) నవంబర్ 5: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజ లకు వివారిస్తూ మళ్లీ కొత్తగా పథకాలను తెలియాజేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కొడంగల్ నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు మండలంలోని దమగ్నా పూర్ గ్రామంలో అదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల జనరల్ సెక్రెటరీ విజయభస్కర్‌రెడ్డి, నాయకులు బాల్‌రెడ్డి, కుమ్మరి కృష్ణ, ఖలీల్, కాశప్ప, నరసప్ప, కిష్టప్ప, నారాయణ, మాణికప్ప, సాయప్ప,తదితరులు ఉన్నారు.